

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

సోమవారం 28, ఏప్రిల్ 2025 పేజీలు - 8


## భూ భారతితో రైతులకు మేలు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే జైవీర్





నిడమనూరు, మేజర్‌న్యూస్ : భూ భారతి చట్టంతో రైతులకు మేలు జరుగుతుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి పేర్కొన్నారు. నిడమనూరు తహసిల్దార్ కార్యాలయ పరిధిలో ఆదివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జైవీర్ మాట్లాడుతూ భూ భారతి చట్టంపై అన్ని గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. గతంలో ఉన్న ధరణి పోర్టల్ వల్ల అన్నదమ్ములు, కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరగడమే కాకుండా, గ్రామస్తుల మధ్య భూములకు సంబంధించిన గెట్ల పంచాయతీలు,

మిగతా 2లో

### నిజాలను నిర్భయంగా రాస్తూ

## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండేది జర్నలిస్టులే

### ఎమ్మెల్సీ శంకర్ నాయక్




మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ : నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరిస్తున్న ది జర్నలిస్ట్‌లే అని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) మిర్యాలగూడ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం మాడుగులపల్లి మండలంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ పాల్గొని మాట్లాడారు. ఏండ్ల తరబడి జర్నలిస్టు వృత్తిలో పనిచేస్తున్న వారందరికీ అక్రిడేషన్లు, ఇండ్ల స్థలాలు ఇండ్ల నిర్మాణం చేయించేందుకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు ఇచ్చే విధంగా తనవంతుగా పని చేస్తాన్నారు. జర్నలిస్టులంతా పేదవారేనని వారందరికీ ఇంటి స్థలంతో పాటు ఇండ్ల నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజలతోపాటు జర్నలిస్టులందరికీ న్యాయం చేసే విధంగా కృషి చేస్తుందన్నారు. ఇప్పుడు మా కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో జర్నలిస్టుల హక్కులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని నిజాలను నిర్భయంగా రావాలని తప్పు చేస్తే తప్పుని రాయండి అని అంతేకానీ ఎవరో చెప్పారని తప్పుడు వార్తలు రాసి మీ సంస్థకు చెడ్డ పేరు తేవద్దన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు అక్రిడేషన్ కార్డ్స్ హెల్త్ కార్డులు ఇచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లా, మండల జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలను నిర్వహిస్తూ విజయాలను సాధిస్తున్న సంఘం టీయూడబ్ల్యూజే (ఐజేయు) అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కార్యదర్శి కలిమెల నాగయ్య, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు దోటి శ్రీనివాస్, ప్రెస్‌క్లబ్ జిల్లా అధ్యక్షులు మాదరి యాదగిరి, నల్లగొండ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండేటి మల్లయ్య, మాడుగులపల్లి తాజా మాజీ జడ్పీటీసీ సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి కాంతరెడ్డి, మాడుగులపల్లి టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షులు రసూల్, రాంబాబు, సైదులు, వివిధ మండలాల వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో జాప్యం తగదు

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

### ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

### కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు సౌకర్యాలు కల్పించాలి





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ధాన్యం కొనుగోళ్లలో జాప్యం తగదని, నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఆదివారము భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జలాల్‌పురం గ్రామంలోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్ల జాప్యానికి సంబంధిత జూలూరు పిఎసిఎస్ సీఈవో అధికారులకు షోకాస్ నోటీసు జారీ చేయాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయిచ్చర్ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే రవాణా చేపట్టి మిల్లులకు తరలించాలన్నారు. ఇకనైనా ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రైతులకు నీడ కొరకు టెంట్ ఏర్పాటు చేయాలని, త్రాగునీరు వసతి కల్పించాలని, వడదెబ్బ తగలకుండా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకుని రైతులు తమ ధాన్యాన్ని భద్రపరుచుకునేందుకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రైతులు ధాన్యంను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన నాటినుండి తేమశాతం వచ్చేవరకు ప్రతిరోజు తేమశాతం పరిశీలిస్తూ రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు ఏఎస్ఓ రోజా రాణి, తహసిల్దార్ నాగేశ్వరరావు, ఎమ్మార్ఐ వెంకట్ రెడ్డి,ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వర్ణగిరీశుడి కళ్యాణ మహోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు.స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ఆగి ఉన్న లారీని వెనక నుండి ఢీ కొట్టిన కారు

## - ఒకరి మృతి మరొకరికి గాయాలు




మునగాల, మేజర్‌న్యూస్ : ఆగి ఉన్న లారీని కారు వెనుక నుండి ఢీకొట్టడంతో ఒక మహిళ మృతి చెందగా మరొకరికి గాయాలు ఆయన సంఘటన శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ మండలం కొత్త గుడిబండ గ్రామానికి చెందిన పోనుగొండ్ల శివ జ్యోతి (48) కోదాడలోని శివ సాయి నగర్ లో నివాసం ఉంటుంది. గత వారం వారం రోజుల క్రితం హైదరాబాదులో ఉంటున్న సొంత అక్క పద్మ ఇంటికి వెళ్ళింది. శనివారం హైదరాబాదులో ఉంటున్న అల్లుడైన నరేందర్ రెడ్డి తో కలిసి, ఏపీ 40 ఈ ఎల్ 64 38 సొంత కారులో ఇద్దరు కలిసి రాత్రి 8 గంటలకు హైదరాబాదు నుండి కోదాడకు బయలుదేరినారు మార్గమధ్యలో రాత్రి 12 గంటల సమయంలో మునగాల గ్రామ ఎంట్రన్స్ కి వచ్చేసరికి 65 నెంబర్ జాతీయ రహదారి మార్జిన్ పక్కన వడ్ల లోడుతో ఆగి ఉన్న టీజీ 29 టి 0737 నెంబర్ గల లారీని అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి వెనక నుండి ఢీకొట్టడంతో జ్యోతి అక్కడికక్కడే మృతిచెందగా నరేందర్ రెడ్డి కి స్వల్ప గాయాలు అయినాయి, మృతురాలిని పంచ నామ నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతురాలి భర్త రామ్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ వెంకటరత్నం తెలిపారు.

# భూ భారతితో రైతులకు మేలు

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నో సమస్యలు ఎదురయ్యాయన్నారు. ఎలాంటి నియమ, నిబంధనలు లేకుండా ధరణి అవినీతి అక్రమాలకు అవకాశం ఇచ్చిందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రైతులు కోర్టుల చుట్టూ తిరిగి అలసిపోయారని తెలిపారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని ధరణిని నిలిపివేసి కొత్త చట్టం తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం గడచిన ఏడాదిన్నర కాలంలో మేధావులు, అడ్వకేట్లు, ప్రజాప్రతినిధులు అందరితో సమాలోచనచేసి, చర్చించి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. భూ భారతి చట్టంలో ఎన్నో సవరణలు చేసి చివరికి చట్టాన్ని తేవడం జరిగిందని, భవిష్యత్తులో అవసరమైతే మళ్లీ సవరణలు చేస్తామని తెలిపారు. ధరణిలో ఎదుర్కొన్న సమస్యలన్నింటిని పరిష్కరించే భూ భారతి వంటి మంచి చట్టం పై ప్రతి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అవసరమైతే తాము ఈ అవగాహన సదస్సులలో పాల్గొంటామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బంది భూ భారతి చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని, పారదర్శకంగా పనిచేయాలని ,ప్రతి గ్రామానికి వెళ్లి చట్టం పట్ల రైతులకు అవగాహన కల్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం అవగాహనలో భాగంగా ఇప్పటివరకు 30 మండలాలలో అవగాహన కార్యక్రమాలను పూర్తి చేసామని చెప్పారు. త్వరలోనే ప్రతి గ్రామానికి గ్రామ పాలన అధికారి వస్తారని వారు అవినీతికి పాల్పడకుండా చూడాల్సిన బాధ్యత తహసిల్దార్ పై ఉందన్నారు. అలాగే నిడమనూరు మండలంలో సర్వేయర్ల కొరత ఉందని ,దీనిని తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే భూ భారతి చట్టం లోని 8,13,16 విభాగాల ప్రకారం లైసెన్స్ సర్వేయర్లను నియమించనుందని తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, తహసిల్దార్ కృష్ణయ్య భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉప్పు సురేష్, మేరెడ్డి వెంకట్ రాహుల్, వివేక్, యడవల్లి వల్లబ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు విరిగినేని అంజయ్య, నాయకులు ఉన్నం సత్యనారాయణ, అంకతి వెంకటరమణ, ఉన్నం చిన్న వీరయ్య, ముంగి శివ మారయ్య, కొండా శ్రీనివాస్ రెడ్డి, మెరుగు మధు, ఓం ప్రసాద్ ఇతర ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, తాసిల్దార్ కార్యాలయ అధికారులు రాజిరెడ్డి, అనిల్ తదితరులు ఈ అవగాహన సదస్సుకు హాజరయ్యారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన ఉందాటి మల్లేష్ కుటుంబానికి ఆదివారము భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో వచ్చిన రూ.60000 ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నాయకులు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పానుగంటి లింగస్వామి, ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి యాదగిరి, ఉపాధ్యక్షులు గుగులోతు మైపాల్, పరమేష్, బొయిని రాజు, భీమగోని రాజారాం, రసూల్, అంతటి నవీన్, కరేవాల పెద్ద నరసింహ, బొమ్మలి వెంకటేశ, చింతల ఉపేందర్, శనిగారం శరన్ పాల్గొన్నారు.

# బీజేపీకి రాజీనామా చేసిన బీజేవైఎం జిల్లా నాయకులు




భువనగిరి (బీబీనగర్), మేజర్‌న్యూస్ : బీబీనగర్ పట్టణానికి చెందిన బీజేవైఎం నాయకులు దేవరుప్పల పృద్వీరాజ్‌తో పాటు పెంచికల సత్యశివసాయిప్రసాద్, గోరుకంటి శివకుమార్,ఆకుల సాయికుమార్‌లు ఆదివారం భారతీయ జనతా పార్టీకి,పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా బీజేపీ పార్టీ,బీజేవైఎం ఎదుగుదల కోసం అహర్నిశలు కృషి చేశామని తెలిపారు. మారిన పరిస్థితుల వలన మేము నేటి నుండి బీజేపీ పార్టీ కోసం పని చేయడం మాని,పార్టీలో ఉంటడం ఇష్టంలేక పార్టీ పదవులకు,పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశామని అన్నారు. బీజేపీ స్థానికంగా ప్రతి పక్షపాత్ర పోషించడంలో విఫలం అయ్యిందని,అధికార పార్టీ ప్రకటించిన పథకాల అమలులో సంక్షేమ పథకాల నిర్వహణలో పూర్తిగా విఫలమైనా స్థానిక బీజేపీ నాయకత్వం అధికార పార్టీని ప్రశ్నించడంలో ఫెయిల్ అయ్యిందని తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో అట్టడుగు స్థాయి కార్యకర్తలకు సమాచారం అందించిన ఊసేలేదన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పార్టీలో పనిచేసిన మాకు పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజు జెండా ఆవిష్కరణ విషయాన్ని సైతం తెలియజేయకపోవడం చాల బాదాకరం అన్నారు. సిద్ధాంతాలను గాలికి వదిలేసి వ్యక్తిగత భజన,వ్యక్తిగత స్వార్థంతో పార్టీని కొంత మంది వ్యక్తులు తొత్తుగా మార్చడం నచ్చకనే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. గ్రామీణ స్థాయిలో కష్టపడి పార్టీని నిలబెట్టిన కార్యకర్త వార్డు సభ్యులు, ఎంపీటీసీ, సర్పంచ్ పదవులకు పోటీ చేద్దాం అంటే వెన్నుతట్టి నిలిచే నాయకుడే లేరని,కార్యకర్త కార్యకర్తగానే మిగిలిపోతున్నాడని,కార్యకర్త ప్రజాప్రతినిధి కావొద్దా అని స్థానిక నాయకత్వాన్ని ప్రశ్నించారు. కార్యకర్తలకు సమస్య వస్తే అండగా నిలబడే నాయకుడు బీజేపీలో కరువైయ్యారని తెలిపారు. ఇంత కాలం తమకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

# సకాలంలో పన్ను చెల్లించి మినహాయింపు పొందగలరు

మిర్యాలగూడటౌన్, మేజర్‌న్యూస్ : 2025 -2026 ఆర్థిక సంవత్సరం సంబంధించిన ఇంటి పన్నును ఈ నెల 30 లోపు పన్ను చెల్లించే వారికి పన్నుపై 5 శాతం మినహాయింపు ఉంటుందని, పట్టణ ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పన్ను చెల్లించి 5 శాతం మినహాయింపు పొందగలరని మున్సిపల్ కమిషనర్‌యూసఫ్‌ఖాన్ తెలిపారు.

# అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలను ఉధృతం చేద్దాం



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలను ఉధృతం చేద్దామని, సిపిఎం మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. ఆదివారం మండలంలోని గోపాలపురం గ్రామంలో నిర్వహించిన సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచ కార్మికుల దినోత్సవంను మండలంలోని అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున జెండా ఆవిష్కరణ, ర్యాలీలు,సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆనాటి పోరాట యోధుల త్యాగాలను బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని అణచివేస్తుందన్నారు. మతోన్మాద కార్పోరేట్ బిజెపి విధానం వలన దేశంలో కులం,మతం ప్రాంతీయ వైశ్యమ్యాలు దురహంకార ధోరణలు పెరుగుతు న్నాయి అన్నారు. బిజెపి అనుబంధ సంఘాలైన ఆర్ఎస్ఎస్, భజరంగదళ్, విశ్వ హిందూ పరిషత్ వంటి అభివృద్ధి నిరోధక సంస్థలు ప్రజాస్వామిక వాదులను నిర్వీర్యం చేసి అభ్యుదయ ప్రగతి శక్తులపై , మైనార్టీ దళిత, సామాజిక తరగతులపై, మహిళలపై దాడులు చేసి అఘాయిత్యాలకు పాల్పడుతున్నాయన్నారు. కార్యక్రమంలో సిద్దెల వెకటయ్య,నట్టె వెంకటేశ్వర్లు,చందాల భిక్షం,బండి గోపి, మీగడ రాములు, అన్నపునేని మాధవరావు, కాల్వ వెంకటేశ్వర్లు, అనంతుల వెంకటనారాయణ, కోటేశ్వరరావు,వెంకన్న పాల్గొన్నారు.

# పదవీ బాధ్యతలు స్వీకరించిన వారికి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సన్మానం



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : నూతనంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన రాధిక అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, జిల్లా ఏజిపిగా నియమతులైన శ్రీనివాసుల రేణుకరవికుమార్‌ను ఆదివారం పట్టణంలోని కనకదుర్గా దేవాలయంలో బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాచిమంచి కొండయ్య, బ్రహ్మణ సంఘం అధ్యక్షులు నారపరాజు వెంకటేశ్వరరావు, దామోదరచార్యులు, . దూళిపాళ రామకృష్ణ, శ్యాంసుందర్, రమణరావు,ఉమాదేవి,సింగం మోహన్, గిరిజా, చెన్నూరు ప్రసాద్, బాచిమంచి చంద్రశేఖర్, నరసింహాచార్యులు,రామనాథం ప్రసాద్, రామకృష్ణారావు, మంత్రిపగ్రడ వెంకటేశ్వరరావు, శేషు పాల్గొన్నారు.

# ఐఎఫ్‌టియూ ఆధ్వర్యంలో మేడే వేడుకల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం ( ఐఎఫ్‌టియూ) ఆధ్వర్యంలో 139వ మేడే వేడుకల పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు గుంజ నరసింహారావు మాట్లాడుతూ చికాగో కార్మిక పోరాట అమరుల స్ఫూర్తితో భారత కార్మిక వర్గం తమ హక్కులు, సౌకర్యాలు కోసం, వేతనాల పెరుగుదల, కనీస జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలని కార్మికవర్గం బలమైన పోరాటాలను నిర్వహించాలని ఆయన అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలైన ఎఫ్ఎస్ఎల్ అండ్‌బి, జిందాల్, ఆదాని, అంబానీ సంస్థలు లాంటివారు కార్మిక శ్రమను దోచుకోవడానికి రోజుకు 12 నుండి 13 గంటలు పని చేయించాలని ప్రభుత్వాలపై ఒత్తిడి చేయడంను తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. మేడే అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో తురక అంజయ్య,తురక శ్రీను,లింగయ్య,నాగేశ్వరరావు, సైదులు, హుస్సేన్, యల్లయ్య,నరేష్,చిలక అజయ్, నాగయ్య,రవి పాల్గొన్నారు.

# 'చావా ఫౌండేషన్'ను అభినందిస్తున్న ప్రజలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : మండే ఎండల్లో సైతం మరచిపోని మానవత్వం గత పది సంవత్సరాలుగా పల్లె పల్లకి వైద్యం కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ నేడు 119వ ఉచిత వైద్య శిబిరాన్ని ఆత్మకూరు మండలం మురిపిరాల గ్రామం నందు శ్రీ ఆర్ కె హాస్పిటల్, చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండే ఎండల్లో సైతం గ్రామాలకు వెళ్లి 220 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఇటువంటి సేవ దృక్పథం కలిగి ఉన్న డాక్టర్ చావా రాజకుమార్ ని గ్రామ సర్పంచ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వారి సేవలను ఉద్దేశించి మండే ఎండల్లో కూడా గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరుకున్న మీ సేవా దృక్పథానికి వరుణడు కూడా సహకరించి వాతావరణాన్ని అనుకూలించేలా చేశాడని కొనియాడారు. మానవసేవయే మాధవసేవ అనే మాటని డాక్టర్ చావా రాజ్ కుమార్ వారి యొక్క ఫౌండేషన్ ద్వారా నిజం చేస్తూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,వాటిలో పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమం విజయవంతంగా 10 సంవత్సరాల నుండి నిర్వహిస్తూ,ఎంతోమంది పేద ప్రజలకు వారికి ఉన్న దీర్ఘకాలిక సమస్యలకు చక్కటి పరిష్కారాన్ని అందించినందుకు,వారి తమ గ్రామం తరపున డాక్టర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చావా రాజ్ కుమార్ మాట్లాడుతూ చాలామంది పేద ప్రజలు వారికి ఉన్న సమస్యలు గురించి అవగాహన లేక చిన్నగా ఉన్నప్పుడే వాటికి సరైన సమయంలో ట్రీట్మెంట్ అందించక అవి ముదిరి ముదిరి విపరీతమైన సమస్యలుగా మారి వారి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అటువంటి నష్టాలు కుటుంబాలలో జరగకుండా ఉండేందుకే సమయం ప్రయత్నం అని గ్రామాలలో ఉన్న పేద ప్రజలకు వారికి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని, తమ ఈ ప్రయత్నం అని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు తమ ఆరోగ్యం పట్ల వైద్య సేవలను అందుకున్నారు.

# ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండలపరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో కోదాడ పట్టణానికి చెందిన బిజెపి పార్టీ నాయకులు, జల్ల జనార్దన్ రావు జన్మదిన సందర్భంగా, ఆశ్రమంలోని వృద్ధులకు, మానసిక వికలాంగులకు, అనాథలకు, ఆదివారం పండ్లు,స్వీట్లు పంపిణీ చేసి అన్న ప్రసాదం పంపిణీ చేశారు,ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి, చేతుల మీదుగా అన్న వితరణ కార్యక్రమం చేపట్టి, అనంతరం శ్రీలత రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి జన్మదిన సందర్భంగా జనార్ధన్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఇలా వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు మానసిక వికలాంగులకు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని ఇలా ప్రతి ఒక్కరూ స్పందించి వారి వారి గృహాలలో జరిగే వివిధ కార్యక్రమాలలో సందర్భంగా ఇలాంటి అనాథ శరణాలయంలో ఉన్నవారికి వారు సహాయ సహకారాలు అందించి వారికి అండగా నిలవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ కోదాడ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ, వంగవీటి శ్రీనివాసరావు, సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ, ఎలమంచిలి శ్రీనివాసరావు, బిజెపిపార్టీ జిల్లా దళిత మూర్చ ఉపాధ్యక్షులు వంగాల పిచ్చయ్య, ఓరుగంటి పురుషోత్తం, మల్లెబోయిన వెంకటేష్ బాబు, నాగేంద్ర చారి, డి లక్ష్మి, శోభ, ఉడత విశ్వనాథం, ఎల్లేశ్వరావు, భాగ్యరాజు, యాదా కిరణ్, నల్ల నాగేశ్వరరావు, గజ్జ రామ్మూర్తి, ఆశ్రమ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మతతత్వ విధానాలను ప్రజలలోకి తీసుకుపోవాలి

### - బర్రె జహంగీర్



భువనగిరి, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ నమూనాలు లేకుండా చేయాలనుకుని బిజెపి మతతత్వ ఆశిస్తూ పెట్టుబడిదారీ విధానాలను సేవాదళ్ కార్యకర్తలు ప్రజలలోకి తీసుకువెళ్ళాలి బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అఖిలభారత సేవాదళ్ అధ్యక్షులు లాల్జీ దేశాయ్ ఆదేశానుసారం రాష్ట్ర సేవా అధ్యక్షులు మిద్దెల జితేందర్ నాయకత్వంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ చౌరస్తా వద్ద 19వ వార్డులో ప్రతినెల చివరి ఆదివారం కాంగ్రెస్ పార్టీ పతాకావిష్కరణ చేసి కాంగ్రెస్ పార్టీ విధి, విధానాలను ప్రజల్లోకి తీసుకు పోవడం కోసం యాదాద్రి భువనగిరి జిల్లా సేవాదళ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పతాకావిష్కరణకు ముఖ్యఅతిథిగా బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ విచ్చేసి పతాకావిష్కరణ చేసి మాట్లాడుతూ ఈ దేశానికి స్వాతంత్రం పూర్వం, స్వాతంత్రం తరువాత, ఆధునిక భారతదేశ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ వేసిన మూలాలే ఈ దేశ ప్రజల సంక్షేమానికి నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ విజ్ఞానాన్ని, విద్య, సాగునీటి, ప్రజా సంక్షేమ, ఆధునిక భారత విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన వలెనే ఈరోజు ప్రపంచ దేశాలతో భారత్ పోటీపడుతున్న విధానాల వల్ల కాంగ్రెస్ పార్టీ చరిత్రను ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నమూనాలను విధ్వంసం చేయాలని ఆలోచనతో నరేంద్ర మోడీ మతతత్వ విధానాలతో, ఆశిస్తూ పెట్టుబడిదారులకు ఒకరిద్దరికి దేశ సంపదను దోచిపెడుతూ నిన్నగాకమున్న పచ్చని కొండలు ఆరాధకరమైన కాశ్మీర్‌లోని పహల్గాం యాత్రికులపై ప్రేరేపిత ఉగ్రవాదులు చేసిన దాడి ఖండిస్తూ భారత ప్రభుత్వం తీసుకునే చర్యలకు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పార్టీగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ భారతదేశలో అశాంతి, అభద్రతాభావంతో, ఉగ్రవాదం, ప్రేరేపిత వాదనలతో దేశాన్ని విచ్ఛిన్నం చేసే వారిని అదుపు చేయలేక కాంగ్రెస్ పార్టీని నిర్వీర్యం చేయాలన్నటువంటి ఆలోచనలను మనమంతా ఈ దేశానికి ఆధునిక నాయకుడు ఉగ్రవాద దాడులతో ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ గార్ల ఆత్మ బలిదానం ఈ దేశాన్ని తిరిగి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం మతతత్వ, మనువాద, ఫాసిస్ట్ పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా ప్రజలకు కులమాతాలకతీతంగా ప్రేమను పంచాలని నఫ్రత్ చోడో – భారత్ జూడో ద్వారా కాలుకు బల్పం కట్టకుండా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు తిరిగినటువంటి నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాలను పట్టణంలో గ్రామ గ్రామాన సేవాదళ్ ద్వారా తీసుకొని ప్రజలలో మమేకమై మోడీ విధానాలను తెలియ చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్, టౌన్ సేవాదళ్ అధ్యక్షులు దాకూరి ప్రకాష్ మాజీ కౌన్సిలర్లు వడిచర్ల కృష్ణ యాదవ్, దేవరకొండ నరసింహ చారి, కైరం కొండ వెంకటేష్,ఎండి లైక్ అహ్మద్, మార్కెట్ డైరెక్టర్ తాడూరి నరసింహ, నాకోటి రాము, ఏషాల ఉమాకాంత్, చిన్నగారి బలరాం, ఎండి అక్రమ్, పుట్ట శివ, పల్లెపాటి రామాంజనేయులు, సంతోష్ మాత టెంపుల్ ధర్మకర్త, సోమ రవీందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్ కానుగంటి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలును వెంటనే చేపట్టాలి

### సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పోసిన వరి ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి మాట్లాడుతూ ప్రభుత్వం పేరుకు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని ,నేటికీ ధాన్యాన్ని తూకం వేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే మార్కెట్ యార్డుల్లో ధాన్యం నిల్వ ఉన్నదని మిగతా రైతులు ధాన్యం తెచ్చి మార్కెట్ యార్డుల్లో పోసేందుకు వీలులేదని అన్నారు. అకాల వర్షం కారణాలుగా ధాన్యం మొత్తం మార్కెట్ యార్డుల్లో తడిసి ముద్దయిందని వెంటనే మార్కెట్ యార్డుల్లో ఉన్న ధాన్యాన్ని తూకం వేయాలని రైతులకు కొనుగోలు కేంద్రాలు మొత్తం పూర్తయ్యే వరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని మొదటిలో కొన్ని రోజులు బాగానే కేంద్రాలు నడిపిస్తారని తర్వాత రైతులను అనేక ఇబ్బందుల గురి చేస్తారని అలాంటి సంఘటనలు పునావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు ,సిపిఎం నాయకులు మల్లారెడ్డి ,రైతులు రాజగోపాల్ రెడ్డి,వెంకటేష్ ,లింగస్వామి, దేవల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను వేగంగా నిర్మించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఆదివారము ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రగతిని స్వయంగా పరిశీలించేందుకు భూదాన్ పోచంపల్లి మండలంలోని వంకమామిడి గ్రామంలో ఆయన పర్యటించి లబ్ధిదారులతో మాట్లాడారు. వారం రోజుల్లో 40 ఇండ్లు బేస్మెట్ వరకు పూర్తవుతున్నందున కలెక్టర్ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు రాములు స్పందిస్తూ తనకు బేస్మెంట్ కట్టగానే లక్ష రూపాయలు తన ఖాతాలో జమ చేసినందుకు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇల్లు మొదలు పెట్టని 27 మంది లబ్ధిదారులతో మాట్లాడుతూ లబ్ధిదారులందరూ కమిటీ వేసుకోవాలని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమయ్యే సామాగ్రిని ఉమ్మడిగా కొనుగోలు చేస్తే ఆర్థిక భారం తగ్గుతుందని సూచించారు. అదేవిధంగా మహిళలు తమ సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు పొంది త్వరితగతిన మొదలు పెట్టాలని మహిళలకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో భాస్కర్, ఎమ్మార్వై వెంకట్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మునగాల మండల రైతులకు పోలీస్ వారి సూచన

### - రైతులు పశువులను మేతకు బయటకు వదలవద్దు

### - రోడ్డు ప్రమాదాల నివారణకు రైతులు సహకరించాలి

### - ఎస్సై ప్రవీణ్ కుమార్



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని జాతీయ రహదారి ప్రక్కన ఉన్న పలు గ్రామాల రైతులు తమ పశువులను, గేదెలను, మేతకు వదలకుండా ఇంటి దగ్గరే మేపుకోవాలని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ రైతులకు ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పశువులు, గేదలు జాతీయ రహదారి పైకి రావడం వల్ల గత మూడు రోజుల నుంచి జాతీయ రహదారిపై మూడు, నాలుగు రోడ్డు ప్రమాదాలు జరిగాయని, రైతులు పశువులు గేదెను మేతకు వదలకుండా ఇంటి దగ్గరే వాటికి మేత వెయ్యాలని, జాతీయ రహదారి వెంట పశువులు గేదలు కనిపించినచో కఠిన చర్యలు తీసుకుంటామని, వాటిని గోశాలకు తరలిస్తామని తెలియజేశారు. జాతీయ రహదారిపై పశువులు గేదెలు రావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనివల్ల ప్రమాదాలు నెలకొంటున్నాయని, రోడ్డు ప్రమాదాల నివారణకు రైతులు మండల ప్రజలు సహకరించాలని ఎస్సై రైతులను కోరారు.

సూర్య


# ఆలయంలో విశేష పూజలు

## భక్తులతో కిటకిటలాడిన యాదాద్రి





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : వరుస వేసవి సెలవులు కావడంతో ఆదివారం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 2 గంటలు, ప్రత్యేక దర్శనానికి దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది. ఆలయంలో స్వామి అభిషేక పూజల్లో, నిత్యకల్యా ణంలో భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయశాల, సత్యనారాయణ స్వామి వ్రత మండ పం, కొండక్రింద విష్ణుపుష్కరణి, కారు పార్కింగ్, బస్టాండ్‌లో భక్తుల సందడి నెలకొంది.

# వృత్తి విద్య కోర్సులో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన పేదింటి విద్యాకుసుమం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రానికి చెందిన పేదింటి విద్యా కుసుమం దుబ్బ సాయి శ్రీ వర్షిత్ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల కళాశాలలో వృత్తి విద్య కోర్సును పూర్తిచేసి సెకండ్ ఇయర్ ఇంటర్ ఫలితాల్లో 991/1000 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నిలిచారు. రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించిన సందర్భంగా శనివారం రాత్రి హైదరాబాదు తెలంగాణ టూరిజం ప్లాజాలో ఏర్పాటు చేసిన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇంటర్మీడియట్ ప్రతిభ పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా విద్యార్థిని,విద్యార్థులకు ప్రతిభ పురస్కారంతో పాటు పదివేల రూపాయల నగదు చెక్కులను అందజేశారు.సుమారు 200 మంది విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించినందుకు ఆయన ప్రతి ఒక్కరికి శుభాభినందనలు తెలిపారు. విద్యార్థి దశ నుండే చదువు మీద ఆసక్తి ఉంటే ఎన్నో ఉన్నతమైన పదవులను ఛేదించవచ్చని అత్యున్నతమైన పదవులు కూడా సాధించవచ్చని విద్యార్థులకు సూచన చేశారు. ప్రస్తుత 2024-25 విద్యా సంవత్సరం 84 శాతం పై చిలుకు బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారని ఈ ప్రతిభకు కారణం ఉపాధ్యాయులేనని వారిని పొగడారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీధర్, టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మిత సబర్వాల్ ఐఏఎస్,బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలా మాయాదేవి ఐఏఎస్, బీసీ గురుకులాల సెక్రటరీ సైదులు, మహాత్మ జ్యోతిబాపూలే కళాశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి నర్సన్న సేవలో ప్రముఖులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద గౌడ్, ఎమ్మెల్సీ సుంకరి రాజు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏ.భాస్కరరావు ఆధ్వర్యంలో ఆలయ సంప్రదాయ స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేసిన అర్చకులు లడ్డు ప్రసాదం అందజేసిన ఆలయ అధికారులు.

# ఉగ్రదాడిలో మృతిచెందిన భారతీయులకు నివాళులు




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లోజరిగిన ఉగ్రదాడికి నిరసనగా, మృతి చెందిన భారతీయులకు నివాళులర్పిస్తూ స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఎంపిడివో కార్యాలయం నుండి అమరవీరుల స్థూపం వరకు భారీగా కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డియస్పీ రాజశేఖర్‌రాజు, తహసీల్దార్,మున్సిపల్ కమిషనర్, ముస్లిం సోదరులు,నియోజకవర్గ ప్రజలు,ప్రభుత్వ అధికారులు,ఉద్యమ, కులసంఘాలు, స్వచ్ఛంధ సంస్థలు, లయన్స్‌క్లబ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, వాసవిక్లబ్, ఉద్యోగ సంఘాలు, ప్రైవేట్ సంస్థలు, వ్యాపారస్తులు, వివిధ పార్టీ నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని అమరులకు ఘనంగా నివాళులర్పించారు.

# టీక్వాండో పోటీలలో బంగారు పతకం సాధించిన ఎడ్ల కెనిన్




చిట్యాల, మేజర్‌న్యూస్ : ఇండో-నేపాల్ అంతర్జాతీయ టీక్వాండో పోటీలు హైదరాబాదులోని సరూర్ నగర్ స్టేడియంలో శనివారం నిర్వహించగా చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన ఎడ్ల కెనిన్ అండర్ 18 కేజీ విభాగంలో బంగారు పతకం సాధించారు. గతంలో అనేకసార్లు రాష్ట్రస్థాయి పథకాలు సాధించిన కెనిన్ అంతర్జాతీయ స్థాయి పోటీలలో బంగారు పతకం సాధించడం వలన తల్లిదండ్రులు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కోచ్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ కెనిన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు పూర్తిస్థాయి అంతర్జాతీయ పోటీలకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

# కర్రెగుట్టలో కొనసాగుతున్న నరమేధాన్ని ఆపాలి

## ఆదివాసి జాతిని హననం చేస్తున్న ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలని న్యూడెమోక్రసీ నిరసన




నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గల కర్రెగుట్టలో గత నాలుగైదు రోజులుగా జరుగుతున్న ఘటన యుద్ధ క్షేత్రాన్ని తలపిస్తున్నదని, ఆ ప్రాంతంలో ఉన్న సాయుధ బలగాలను వెంటనే వెనక్కి రప్పించాలని ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య డిమాండ్ చేశారు.ఆదివారం మండల కేంద్రంలో ఆపరేషన్ కగార్‌కి వ్యతిరేకంగా మండల కేంద్రంలోసిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణా-చత్తీస్ఘడ్ సరిహద్దు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసి, గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారనీ, ఇప్పటికీ హెలికాప్టర్స్, డ్రోన్‌ల ద్వారా దాదాపు 20 వేల మంది సాయుధ పోలీస్ బలగాలు అక్కడ తిష్ట వేయగా, ప్రతిరోజు ఎన్కౌంటర్స్ జరుగుతున్నాయనీ, 3 రోజులుగా పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో 80 మందికి పైగా మావోయిస్టులు,ఆదివాసీలు హతమైనట్లు ప్రసార, ప్రచార మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయనీ,ఈ అడవులన్నీ బాంబుల మోతలతో తల్లడిల్లుతున్నాయనీ, కర్రెగుట్ట పై ప్రాంతంలో ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న రెండు బేస్ క్యాంపుల నుండి ఇటు తెలంగాణ, అటు చత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లోని అడవి ప్రాంతాల్లో ముఖ్యంగా ఆదివాసులను వందలాదిగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారనీ, అమాయకులైన వీరిని కాల్చి చంపి మావోయిస్టులుగా చిత్రించే ప్రమాదం ఉన్నదనీ, కర్రెగుట్ట ప్రాంతం నుండి అన్ని రకాల సాయుధ పోలీస్ బలగాలని వెంటనే ఉపసంహరించాలని, అరెస్టు చేసిన ఆదివాసి గిరిజనులని వదిలిపెట్టాలని, ఆపరేషన్ కగార్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ ప్రాంత మంత్రి సీతక్క కూడా స్పందించి ములుగు, చర్ల ప్రాంతాల్లో ఉన్న బలగాలను వెనక్కి పంపే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేషోజు మధు, పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు గడ్డం శ్యామ్, ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మంతటి భూపాల్ రెడ్డి, గడ్డం పాపయ్య, పులుసు మహేష్, గుణగంటి శ్రీను,బయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దేశప్రయోజనాలకు విఘాతం కలిగిస్తే ఊరుకోం



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : దేశ ప్రయోజ్ఞనాలకు ఎవరూ విఘాతం కలిగించిన సిపిఐ చూస్తు ఊరుకోదని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. కాశ్మీర్‌లోని పవాల్గామ్‌లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి ఆదివారం సిపిఐ కార్యాలయంలో కొవ్వత్తుల వెలుగులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదులు చేసిన దాడి యావత్ దేశంపై చేసిన దాడిగా బావిస్తున్నాము అన్నారు. ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇటువంటి చర్యలకు పాల్పడే వారిని కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరారు. ఉగ్రదాడిలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తగిన న్యాయం చేయాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి దాడులు జరగకుండా కట్టుదిట్టమైన ఇంటిలిజెన్సీ, భద్రతా ఏర్పాట్లను చేయాలని కోరారు. కార్యక్రమంలో జక్కుల రమేష్, మామిడి వెంకయ్య, యల్లావుల రమేష్, జడ వెంకన్న, మీసాల గాంధీ, రమణ, బండారు మహేష్,జక్కుల అఖిల్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వరంగల్ రజతోత్సవ సభకు తరలివెళ్లిన బిఆర్ఎస్ నాయకులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ వరంగల్ రజతోత్సవ సభకు మునుగోడు మండలం నుంచి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్ళారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు.వరంగల్ ఎల్కతుర్తి క్రాస్ రోడ్ వద్ద జరగనున్న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మునుగోడు మండలం నుంచి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.మునుగోడు మాజీ ఎంఎల్ఏ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసుకుని సభకి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఏడవల్లి సురేష్ కుమార్, ఈద శరత్ బాబు,యేళ్లంకి యాదగిరి, నక్రికంటి మురళీకృష్ణ, బేరీ గురుపాదం, బీసం నరసింహ,పందుల పాపయ్య,బండారు శ్రీనివాస్, కట్కూరి శంకర్, పందుల సురేష్, తదితరులు వెళ్ళారు.

***మునగాల :*** పరిధిలోని అన్ని గ్రామంలో బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు టిఆర్ఎస్




జండాని ఎగురవేసి ఘనంగా నిర్వహించారు, మునగాల మండల కేంద్రంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉడుం కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ పార్క్ ఆవరణంలో ఉన్న తెలంగాణ తల్లికి పూలమాలవేసి25వ పార్టీ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు, గ్రామ అధ్యక్షుడు ఉడుం కృష్ణ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రజల పార్టీ ఐనా బిఆర్ఎస్ పార్టీదే గెలుపు అని తెలిపారు. ఆదివారం వరంగల్ లో జరిగే సిల్వర్ జూబ్లీ కార్యక్రమానికి భారీ ఎత్తున మునగాల నుంచి ప్రజలు కార్యకర్తలు తరలి వెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తొగర్ రమేష్, కందిమండ సత్యం, అజయ్ కుమార్, సీతారాములు, ఉపేందర్, ఎల్.పి రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

***భూదాన్‌పోచంపల్లి :*** చలో వరంగల్ బిఆర్ఎస్ 25వ రజతోత్సవ సభకు



ఆదివారము భూధాన్ పోచంపల్లి పురపాలక, మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి ,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి కోటపుష్పలత మల్లారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేశం,ముత్యాల మహిపాల్ రెడ్డి ,పగిళ్ల సుధాకర్ రెడ్డి,చిలువేరు బాల నరసింహ ,గునిగంటి మల్లేష్ గౌడ్, కొంగరి కృష్ణ,కర్నాటి రవీందర్ ,గుండు మధు, సామల మల్లారెడ్డి, పెద్దల చక్రపాణి, కుడికాల బలరాం, దేవరాయ కుమార్, సార బాలయ్య, చేరాల నరసింహ, మునుకుంట్ల బాలచంద్రం, వంగూరి పెంటయ్య, పెద్దల చంద్రశేఖర్, రావుల శ్రీను, కిరణ్, శ్రవణ్, సుమన్, లింగస్వామి మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

***నల్గొండ (చింతపల్లి) :*** నల్లగొండ జిల్లా చింతపల్లి మండల వ్యాప్తంగా బిఆర్ఎస్



పార్టీ శ్రేణులు వరంగల్ బిఆర్ఎస్ పార్టీ సభకు బయలుదేరారు. 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యకర్తలు ఉత్సాహంగా సభకు వెళ్ళినట్లు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల. వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి అన్నారు చింతపల్లి, గోడకండ్ల, మాల్ వెంకటేశ్వర్ నగర్ తో పాటు కురుమేడు, వెంకటంపేట, తక్కలపల్లి, ఉమ్మాపురం, చాకలి శేరిపల్లి గ్రామాల నుంచి కార్యకర్తలు వివిధ వాహనాలలో బయలుదేరారు వరంగల్ సభకు బయలుదేరుతున్న కార్యకర్తలకు మాల్ వీటి నగర్‌లో ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా మాల్ మార్కెట్లో సాగర్ హైవేపై ఉడిపి హెూటల్ సమీపంలో జండా ఆవిష్కరణ చేశారు. రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, తక్కల్లేపల్లి మాజీ ఎంపీటీసీ పొగాకు. శ్రీశైలం, మాచర్ల శ్రీశైలం, కురుమేడు మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, పులి రాజు గౌడ్, ఏ.నరసింహ, పి.నరేష్, బి.నిరంజన్ గౌడ్, ఏం.గోపి, శంకర్ సార్, కె.యాదయ్య, కంకణాల రాజు, చింతపల్లి, వెంకటంపేట, గొల్లపెల్లి, గోడకొండ్ల, కురుమేడు, వింజమూరు, తక్కల పెల్లి, పోలేపల్లి రాంనగర్, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

***చిట్యాల (నార్కట్‌పల్లి) :*** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా



నార్కెట్‌పల్లి మండలం అమ్మనబోల్ గ్రామంలో ఆదివారం పార్టీ జెండాను ఆవిష్కరించిన నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అనంతరం వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భారీగా బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు.

***నూతనకల్ :*** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో



బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ జెండాను ఎగరవేసి కేకులను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి,భారీగా ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ఎల్కతుర్తిలో జరుగుతున్న రజతోత్సవ మహాసభకు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మరొకసారి భారి మార్పులు తీసుకురావడానికి ఈ రజతోత్సవ మహాసభ నాంది పలుకుతుందని అన్నారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉండడానికి ప్రతికూరించే సభగా ఈ సభను తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ గుర్తుంచుకునేలా ఈ సభ నిర్వహించబడుతుందని వారు తెలిపారు.ఈ సభకు తరలి వెళ్లిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, నాయకులు గాడు దుల రజిత లింగరాజు యాదవ్, మందడి సోమిరెడ్డి, చూడి లింగారెడ్డి, కొచ్చర్ల బాబు, గుగులోతు నర్సింగ్ నాయక్, మహేశ్వరం మల్లికార్జున్, రేసు వెంకటేశ్వర్లు, కనకటి మహేష్ గౌడ్, బత్తుల విద్యాసాగర్, బత్తుల విజయ్, మూరగుండ్ల సైదులు, ఉప్పుల వీరు యాదవ్, వీరమల్ల యాదగిరి, కోటేష్,బిక్కి బుచ్చయ్య గౌడ్, పులుసు లింగ మల్లయ్య, ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ పెద్దలు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

***నిడమనూరు :*** వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ రజతోత్సవ సభకు నిడమనూరు బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లాయి. సభకు వెళ్లిన వారిలో మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు బొల్లం రవి, నాయకులు నల్లబోతు వెంకటేశ్వర్లు, మురళి, బైరెడ్డి సత్యనారాయణరెడ్డి, మాచర్ల దాసు, బొల్లం సైదులు, లింగాచారి, ఏటుకూరి హరి ప్రసాద్, ఆదిమల్ల భాస్కర్ తదితరులున్నారు.

***హుజూర్‌నగర్ రూరల్ :*** వరంగల్ జిల్లాలో తలపెట్టిన బిఆర్ఎస్ రజతోత్సవ సభకు



మండలం నుండి అధిక సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు.రజతోత్సవ సభకు తరలివెళ్తూ ఆదివారం మండలంలోని అమరవరం గ్రామంలో మాజీ సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కామిశెట్టి వెంకటేశ్వర్లతో కలసి పలుచోట్ల పార్టీ జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ 60 సంవత్సరాల సమైక్య పాలనలో అన్ని రంగాలలో తెలంగాణ వివక్షకు గురిచేసిన ఆంధ్ర పాలకుల కుట్రలను తెలంగాణ సమాజం ముందు విడమర్చి వివరిస్తూ తెలంగాణ ప్రజల్లో భావ చైతన్యం కలిగించి ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిపెట్టిన ఉద్యమ ధీశాలి కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తరువాత తెలంగాణ ప్రజల దీవెనలతో అధికారం చేపట్టిన ఉద్యమనేత కేసీఆర్ గత 10 సంవత్సరాల కాలంలో దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణను దేశంలో అగ్రభాగాన నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బాల సైదులు, సారెడ్డి భాస్కర్‌రెడ్డి,అన్నెం కొండారెడ్డి, చిన్న లింగారెడ్డి, మట్టారెడ్డి, గురువారెడ్డి, శ్రీనివాస్, సైదిరెడ్డి, రాంరెడ్డి,ధనయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, సతీష్, లింగరాజు, సురేందర్‌రెడ్డి, కృష్ణ,దేవదానం పాల్గొన్నారు.

***చౌటుప్పల్ :*** వరంగల్‌లలో తలపెట్టిన బిఆర్ఎస్ రజతోత్సవ సభకు బిఆర్ఎస్




శ్రేణులు ఆదివారం తరలివెళ్లారు. పట్టణంలో బిఆర్ఎస్ జెండాను మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. వరంగల్‌లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగసభకు బయలుదేరే బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం, రాబోయే కాలంలో పార్టీ అభివృద్ధి ప్రణాళికలను వివరించడం కోసం ఈ సభ ఎంతగానో అవసరమని పేర్కొన్నారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు.

***హుజూర్‌నగర్‌రూరల్ :*** మాజీ సిఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని



బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బెల్లంకొండ అమర్‌గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావులు అన్నారు.ఆదివారం పట్టణంలోని 6వ వార్డులో బిఆర్ఎస్ వార్డు ఇంచార్జి లక్క వెంకన్న అధ్యక్షతన బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో వారు పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని పాత బస్టాండ్ నుండి ఇందిరాచౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు బిఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నరసింహారావు, వెంకన్న, నాగరాజు, మంగమ్మ, వెంకమ్మ,నాగమణి,లావణ్య పాల్గొన్నారు.

***అడ్డగూడూరు :*** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రం నుండి వరంగల్‌లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అడ్డగూడూరు మండలం నుంచి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో వరంగల్‌లో జరిగే బహిరంగ సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా అడ్డగూడూరు పట్టణశాఖ అధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి దర్శనాల అంజయ్య, పూలపల్లి జనార్ధన్‌రెడ్డి, గూడెపు పరమేష్, గజ్జెల్లి రవి, పయ్యావుల రమేష్, గూడెపు నరేష్, బైరెడ్డి నర్సిరెడ్డి, పొలేపాక అబ్బులు, బాలెంల పరుశరాములు, వరిగడ్డి లోకేష్, బాలెంల బాబురావు, దయాకర్, మల్లయ్య, బిఆర్ఎస్ నాయకులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన







చండూరు, మేజర్‌న్యూస్ : స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఆదివారం శ్రీ శ్రీనివాస హాస్పిటల్స్, హైదరాబాద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో గాంధీజీ విద్యాసంస్థల సహకారంతో నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో 400 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మెడిసిన్స్‌ను అందించారు. ఈ వైద్య శిబిరంలో నొప్పులు, ఎముకల జాయింట్స్, బిపి, షుగర్, కిడ్నీ, స్త్రీల వ్యాధుల విభాగాలకు సంబంధించినటువంటి ప్రసిద్ధమైనటువంటి వైద్యులు విచ్చేసి పరీక్షలు నిర్వహించి, సలహాలు సూచనలు అందించి, ఉచితంగా మందులను అందజేశారు. అదేవిధంగా రక్తపోటు తనిఖీలు, షుగర్ పరీక్షలు, డెన్సిటీ టెస్ట్‌లను ఉచితంగా నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరం అద్భుతమైన విజయాన్ని సాధించి, 400 మందికి విలువైన ఆరోగ్య సేవలు అందించింది. ఇలాంటి మంచి కార్యక్రమంను ప్రజలకు నిర్వహించినందుకు గాను శ్రీనివాస హాస్పిటల్, హైదరాబాద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ యాజమాన్యాన్ని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యా సంస్థలు మరియు గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మరియు రైస్ మిల్ అసోసియేషన్ నల్గొండ తాలూకా సెక్రెటరీ తేలుకుంట్ల శ్రీనివాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, జె.నరేందర్ రెడ్డి, నొప్పుల స్పెషలిస్ట్ డాక్టర్ గంగాధర్, యూరాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ నిషిత్ రెడ్డి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మారుతీ రావు, ఫిజియోథెరపీ డాక్టర్ సౌమ్య, ఫార్మసిస్టు వెంకట్ రెడ్డి, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ముషరఫ్, పావని, మౌనిక, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, ఆంజనేయులు, విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని గౌస్ కొండ గ్రామానికి చెందిన మునుకుంట్ల ఆంజనేయులు గౌడ్(42) ఇటీవల అకాల మరణం చెందడంతో ఆదివారము వాకిటి జంగారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.12 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఫకీరు లావణ్య దేవేందర్ రెడ్డి, వాకిటి బాల్ రెడ్డి, సురుకంటి లింగారెడ్డి, నోముల శ్రీనివాస్ రెడ్డి, మునుకుంట్ల శ్రీనివాస్ గౌడ్, మద్రి మధు రెడ్డి, దోసపాటి కృష్ణ, కొయ్యడ బాలరాజ్, పాండాల వెంకటేష్, పాండాల మధు, కందుకూరి సైదుల్, వంగూరి స్వామి, ఐలేష్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

# కూరెళ్ల విజయ్ కుమార్‌కు ఘన సన్మానం





నల్గొండ, మేజర్‌న్యూస్ : నల్లగొండ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూరేళ్ల విజయ్ కుమార్‌కి ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యాంక్ ఆఫ్ బరోడా గోల్డ్ అప్రైజర్ అధ్యక్ష పదవి వ చ్చినందుకు తెలుగుదేశం పార్టీ నల్గొండ పట్టణ శాఖ వారి ఆధ్వర్యంలో నల్లగొండ తెలుగుదేశం పట్టణ పార్టీ మాజీ అధ్యక్షుడు గుండు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్, తెలుగుదేశం నియోజకవర్గ ఇంచార్జ్ ఎల్.వి.యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ సమిష్టిగా హాజరై సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. ఈ సందర్భంగా వారందరూ మాట్లాడుతూ కూరెళ్ల విజయ్ కుమార్‌కి ఉన్నత పదవులు అధిరోహించాలని సమిష్టిగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కూరెళ్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ బ్యాంకులో అధికారులకు కస్టమర్లకు నోట్లో నాలుకల మెదులుతూ తనదైన శైలిలో ఉన్నత పదవులను అధిరోహిస్తూనే ముందుకు వెళ్తున్న అన్నారు. ఈ సందర్భంగా అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకునూరి సత్యనారాయణ, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మునాస ప్రసన్న, జంపాల చంద్రశేఖర్, గంగాధర్ స్వరాజ్, గోగుల నాగరాజు, కంచనపల్లి క్రాంతికుమార్, అండెం తిరుపతయ్య గౌడ్, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో మెరిసిన మునుగోడు కేజీబీవీ అణిముత్యాలు

- సెకండ్ ఇయర్ ఇంటర్ ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత
- ఫస్ట్ ఇయర్ ఇంటర్ ఫలితాల్లో జిల్లాలోని మొదటి స్థానం
- సాధించిన మునుగోడు కేజీబీవీ
- ప్రత్యేక అధికారి పుష్పలతకు అభినందనల వెల్లువ



రంగపురి ప్రణీత ఎంపీహెచ్డబ్ల్యు సెకండ్ ఇయర్ మార్క్స్ 926/1000



మామిళ్ళ అశ్విని సిఈసి సెకండియర్ టాపర్ 900/1000



చందపాక సిరి సిఇసి ఫస్టియర్ పేపర్ మార్క్స్ 449/500

మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మునుగోడు కస్తూరిబా గాంధీ విద్యార్థినులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన ఈ అణిముత్యాలు కృషి, పట్టుదలతో అత్యుత్తమ ఫలితాలను సాధించి, తమ ప్రతిభను చాటుకున్నారు. ఉపాధ్యాయుల నిబద్ధత, తల్లిదండ్రుల మద్దతు మరియు విద్యార్థినుల కఠిన శ్రమ ఫలితంగా ఈ గొప్ప విజయాలు సాధ్యమయ్యాయని మునుగోడు కేజీబీవీ ప్రత్యేక అధికారి పుష్పలత తెలిపారు. ఆదివారం ఆమె మునుగోడు సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ సెకండ్ ఇయర్ ఇంటర్ ఫలితాలలో 51 మంది విద్యార్థినులు హాజరు కాగా 51 మంది మంచి ఫలితాలు సాధించడంతో 100 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. అదేవిదంగా ఫస్ట్ ఇయర్ ఇంటర్ ఫలితాల్లో 62 విద్యార్థినులు హాజరు కాగా 60 మంది విద్యార్థునీలు పలితాలు సాధించి 97% శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఫస్ట్ ఇయర్ ఇంటర్ ఫలితాలలో నల్గొండ జిల్లా కేజీబీవీ బాలికల విద్యాలయాలు అన్నింటిలో జిల్లాలోనే మొదటి స్థానం నిలిచిందన్నారు. బాలికల విద్యకు భరోసా మునుగోడు కేజీబీవీ అని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల శ్రమతో మంచి ఫలితాలు సాధించామని తెలిపారు. అనేక మంది విద్యార్థినులు డిస్టింక్షన్‌లు సాధించడమే కాకుండా, కొందరు అత్యుత్తమ మార్కులతో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందారన్నారు. పరిమిత వనరులు, ప్రతికూల పరిస్థితుల మధ్యలో కూడా విద్యార్థినులు చూపిన పట్టుదల, కృషి అందరికీ ఆదర్శంగా నిలిచింది అన్నారు. ఈ విజయంతో గ్రామీణ బాలికా విద్యకు కొత్త ఊపిరి దక్కిందనీ హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ లో మంచి ఫలితాలు సాధించిన సందర్భంగా మునుగోడు కేజీబీవీ ప్రత్యేక అధికారీ పుష్పలతకు, ఉపాధ్యాయ సిబ్బందికి మండల వ్యాప్తంగా పలువురు అభినందనలు తెలిపారు.

# భూ భారతి పోర్టల్ పై అవగాహన సదస్సులు

## - పులిగిల్ల బాలయ్య



భువనగిరి, మేజర్‌న్యూస్ : భూభారత్ పోర్టల్ తెలంగాణ రైతులకు శ్రీరామరక్ష అని టిపిసిసి కన్వీనర్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో రాష్ట్రంలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం 2020లో తెచ్చిన ధరణి పోర్టల్ వలన రాష్ట్రంలో 1 కోటి 30 లక్షల మంది రైతులు ఉంటే ధరణి వలన అనేక మంది రైతుల భూమి పట్టా పాస్ పుస్తకాల్లలో భూములు వాళ్లకు తెలియ కుండానే ఇతరుల పేరు మీదికి మారడం, రైతుల పేర్లు తప్పు పడడం, ఇంటి పేరు, తప్పుపడడం, సర్వే మెంబెర్ తప్పుపడడం, విస్తీర్ణం తప్పు పడడం వీటిని సరి చేయడం కోసం రైతులు ఎంఆర్ఓ, ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ మానసికంగా ఆర్థికంగా ఇబ్బందిపడుతున్నారని ధరణి అనే పోర్టల్ లోపభూయిష్టంగా ఉందని, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో కమిటీ ఛైర్మన్,ప్రస్తుత రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎన్నికల మ్యానిఫెస్టోలో మాట ఇచ్చినట్టుగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే ముందుగా రైతుల భూముల రికార్డ్స్ కొరకు ధరణి పోర్టల్ స్థానంలో భూభారతి పోర్టల్ తేవడానికి అనేక మంది సీనియర్ ఐఏఎస్‌లతో ఒక కమిటీ వేసి వివిధ రాష్ట్రాల్లో వాళ్ళ భూ రికార్డ్స్ ఎలా ఉన్నాయి మన రికార్డ్స్ ఎలా ఉండాలి అని 14 నెలలు పరిశోధన చేసి రైతుకు అర్థం అయ్యే సరళమైన పదాలను పొందు పరుస్తూ అనేక మార్పులు చేస్తూ రైతుకు తన భూమి మీద పక్కా భరోసా కల్పించే విధంగా ఈ భూభారతి పోర్టల్ ను రూపొందించి,ఏప్రిల్ 14 డా. బీఆర్ అంబెడ్కర్ గారి జయంతి రోజు భూ భారతి పోర్టల్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ చట్టంలో మనిషికి ఆధార్ కార్డ్ ఉన్నట్టే రైతు భూమికి భూదార్ కార్డ్ ఇవ్వబోతున్నారు,అలాగే వ్యవసాయ భూమికి మ్యాప్ (పఠం) లైసెన్స్ సేర్వేయర్ ద్వారా గీయించి రిజిస్ట్రేషన్ దస్తావేజులతో పాటు ఇవ్వనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన భూభారతి పోర్టల్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తయారు చేయడం జరిగింది, ఈ భూభారతి పోర్టల్ తెలంగాణ రైతులకు శ్రీరామ రక్షా అని వారు కొనియాడారు.

# విద్యుత్ లో వోల్టేజి సమస్య తీర్చిన ప్రమోద్ కుమార్

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణ కేంద్రంలోని 10వ వార్డ్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో గత కొన్ని రోజులుగా వోల్టేజ్ సమస్య వల్ల ప్రజలు సతమతం అవుతున్న క్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోత్నాక్ ప్రమోద్ కుమార్ విద్యుత్ అధికారుల సహకారంతో గోవిందా చారి గల్లీలో సునీల్ అండ్ జబ్బర్ భాయ్ ఇంటి ముందట లో వోల్టేజ్ సమస్య వలన ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులకు కొత్తగా స్తంభాన్ని విధించి కేబుల్ వైర్లను విద్యుత్ అధికారులు అమర్చారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో త్వరలోనే హై టెన్షన్ వైర్లను తొలగిస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో ఎ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. విద్యుత్ అధికారి ఏఈ సాయి కృష్ణ కు ప్రమోద్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్‌తో పాటు దశలవారీగా అన్ని సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.